www.prajasakti.com
ప్రజాశక్తి
బుధవారం 19 జులై 2023
5
అన్నమయ్య

ఎరువుల దుకాణాల్లో తనిఖీలు

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

పట్టణంలోని పలు ఎరువుల దుకాణాల్లో మంగళవారం మండల వ్యవసాయాధికారి జి.రాజకుమారి ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు. దుకాణాలలోని బిల్ బుక్కులు, రిజిస్టర్లు, గోడౌన్ లోని నిల్వలను పరిశీలించారు. తిరుమల ఫర్టిలైజర్స్, మన గ్రోమోర్ దుకాణాలను తనిఖీ చేయగా తిరుమల ఫర్టిలైజర్స్ దుకాణంలో ఎంపికి సంబంధించి ఎరువుల నిల్వలలో తేడాలు ఉండడం వలన ఆ ఎరువుల విక్రయించేందుకు వీలు లేకుండా నిలుపుదల చేశారు. ఈ సందర్భంగా రాజకుమారి మాట్లాడుతూ ఎరువుల దుకాణ యజమానులు రికార్డులను సక్రమంగా నిర్వహించాలని, కల్తీ ఎరువులు, కల్తీ విత్తనాలు, కల్తీ పురుగు మందులు విక్రయిస్తే శాశ్వతమైన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా హెచ్చరించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ విస్తరణాధికారి దేవేంద్ర పాల్గొన్నారు.

ఎరువుల దుకాణంలో తనిఖీ చేస్తున్న రాజకుమారి

'ఆశా'లపై వేధింపులు ఆపాలని

డిఎంహెచ్ఓ కార్యాలయం ముట్టడి

- రాత పూర్వక హామీతో ఆందోళన విరమణ

డిఎంహెచ్ఓ కార్యాలయం ఎదుట నిరసన తెలుపుతున్న ఆశా వర్కర్లు

ప్రజాశక్తి - రాయచోటి టౌన్

ఆశా కార్యకర్తలకు ప్రస్తుత పెరిగిన ధరలకు అనుగుణంగా రూ.26 వేలు వేతనం పెంచాలని, ఆన్‌లైన్ పనుల భారం ఆపాలని, మెటర్నిటీ లీవులు, ప్రభుత్వ సెలవులు అమలు చేయాలని, విధి నిర్వహణలో అధికారుల వేధింపులు నివారించాలని, ఎన్‌సిడి సర్వే ఆశాలకు సంబంధం లేదని ఉత్తర్వులు ఇవ్వాలని, రూ.10 లక్షల బీమా కల్పించాలని కోరుతూ ఎపి ఆశా వర్కర్స్ జిల్లా కమిటీ సిఐటియు ఆధ్వర్యంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం ముట్టడి నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా గౌరవ అధ్యక్షులు పి.శ్రీనివాసులు, అధ్యక్ష, కార్యదర్శులు ఎం.జయమ్మ, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి రామాంజులు మాట్లాడుతూ గతంలో ఆందోళనల సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు ఇచ్చిన ఏ ఒక్క హామీని నిలబెట్టుకోలేదన్నారు. ఆశాలు నిర్వహించాల్సిన విధులు ఏమిటో జాబ్ చార్ట్ ఇవ్వకుండా ప్రభుత్వ అధికారులు చేయాల్సిన అన్ని పనులను ఆశాలతో చేయించడం తగదన్నారు. వెయ్యిమంది జనాభా పరిధిలో ఒక ఆశా వర్కర్ ఉండాల్సింది పోయి ఐదువేల మందికి ఒకరిని నియమిస్తూ గొడ్డుచాకిరీ చేయిస్తున్నారన్నారు. ఫీల్డ్‌లో తిరగాల్సిన ఆశా వర్కర్లను సచివాలయానికి ఉదయం నుంచి సాయంత్రం వరకు కూర్చోబెడుతున్న అధికారులపై చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ రికార్డులు సైతం ఆశాల చేత ఋజువులతో కొనాలని అధికారులు చెప్పడం కంటే సిగ్గుచేటైన పని మరొకటి లేదని విమర్శించారు.

గాలివీడులో ఆశావర్కర్లతో పిహెచ్‌సి వైద్యాధికారులు చెత్తపనులు చేయిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సమస్యలపై సమాధానం కోరుతూ ఆశాలు వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలోకి వెళ్లేందుకు సిద్ధపడడంతో డిఎంహెచ్ఓ డాక్టర్ కొండయ్య తన సిబ్బందితో బయటకువచ్చి ఆశాల డిమాండ్లపై స్పందిస్తూ జాబు చార్టు సాయంత్రంలోగా అందిస్తామని, కుష్టు సర్వే మినహా ఆన్‌లైన్ పనులు చేయాల్సిన పనిలేదని, సెల్ ఫోన్లు, సాఫ్ట్‌వేర్ అప్‌డేట్ తామే చేయిస్తామని, ఆశాలపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడే అధికారులపై చర్యలు తీసుకుంటామని, సచివాలయానికి ఆశాలకు సంబంధం లేదని, ఆశాలు సచివాలయ రికార్డుల్లో సంతకాలు చేయాల్సిన పనిలేదని స్పష్టం చేశారు. ఆశా కార్యకర్తల హక్కుల పోరాటాలకు ఆటంకాలు కల్పించరాదనే ఆదేశాలు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం నుంచి పంపలేదని తెలిపారు. ఈ మేరకు రాతపూర్వక ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు లావణ్య, రమామణి, జిల్లా సహాయ కార్యదర్శి మహబూబ్ జాన్, సవిత, మల్లీశ్వరి, రమాదేవి, కవిత, సత్యవాణి, హుజూరాబానాను, సిఐటియు జిల్లా నాయకులు ఫయాజ్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఎస్. రామచంద్ర పాల్గొన్నారు.

ర్యాలీ నిర్వహిస్తున్న ఆశా వర్కర్లు, సిఐటియు నాయకులు

భూసేకరణ త్వరగా పూర్తి చేయాలి : కలెక్టర్

ప్రజాశక్తి - రాయచోటి

జిల్లాలోని ముదివేడు, శ్రీనివాసపురం రిజర్వాయర్ లిఫ్ట్ఇరిగేషన్ గాలివీడు మండలంలోని సోలార్ పార్క్ పథకాలకు భూసేకరణ అవార్డ్ త్వరగా పూర్తి చేయడంతోపాటు సహాయ పునరావాస కార్యక్రమాలను వేగవంతం చేయాలని కలెక్టర్ గిరీష సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లో మినీ వీడియో కాన్ఫరెన్స్ హాలులో జిల్లాలోని లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుల భూసేకరణ, సహాయ పునరావాస కార్యక్రమాల అంశాలపై సంబంధిత తహశీల్దార్లు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, ఆర్‌డిఓలు, ఇరిగేషన్, ఆర్‌డబ్ల్యుఎస్, ఆర్‌అండ్‌బి, హౌసింగ్, విద్యుత్, సర్వే శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో సాగు, తాగునీటి సమస్యలు అధిగమించేందుకు రాష్ట్ర ప్రభుత్వం వివిధ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులను చేపట్టిందన్నారు. ఇందుకు అవసరమైన పథకాలకు సంబంధించిన భూసేకరణను త్వరగా పూర్తి చేయాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ముఖ్యంగా ముదివేడు రిజర్వాయర్‌కు సంబంధించి 1075 ఎకరాలు అవసరం కాగా ఇందులో 425 ఎకరాలు భూసేకరణ చేసి అవార్డు పాస్ చేశారని చెప్పారు. అవార్డ్ పాస్ చేసిన భూమికి సంబంధించి లబ్ధిదారులకు త్వరగా పరిహారం పంపిణీ పూర్తి చేయాలన్నారు. వారంలోగా కురబలకోట, బి.కొత్తకోట మండలాల నుండి అవార్డ్ పాస్ కోసం ఫైల్స్ కలెక్టరేట్‌కు పంపాలని ఆదేశించారు. ఈ సందర్భంగా మిగిలిన భూసేకరణలో ప్రభుత్వ భూమి, పట్టా భూమి, డికెటి, అసైన్మెంట్ భూముల వివరాలను ఆయా తహశీల్దార్లను అడిగి తెలుసుకున్నారు. పట్టా భూములకు సంబంధించి ఫామ్-సిలో నివేదిక సమర్పించాలన్నారు. మార్గదర్శకాల మేరకు మిగిలిన వాటిపై నివేదికలను సమర్పించాలన్నారు. శ్రీనివాసపురం రిజర్వాయర్‌కు సంబంధించి దాదాపు రూ.6.30 కోట్ల మేర పరిహారం పంపిణీ చేయాల్సి ఉందని తెలిపారు. ఈ సందర్భంగా సహాయ పునరావాస కార్యక్రమాలలో భాగంగా రహదారులు, నీటి సరఫరా, ఎలక్ట్రిఫికేషన్, పార్కు, టెంపుల్, కమ్యూనిటీ భవనం ఏర్పాటు తదితరాలలో చేపట్టిన చర్యలను ఆయా శాఖల అధికారులను అడిగి తెలుసుకున్నారు. గాలివీడు మండలం తూముకుంట, వెలిగల్లులలో ఏర్పాటు చేస్తున్న సోలార్ పార్కుకు సంబంధించి ఇప్పటివరకు 1115 ఎకరాలు భూ సేకరణ చేయగా ఇంకనూ 208 ఎకరాలు భూసేకరణ చేయాల్సి ఉందన్నారు. సేకరించాల్సిన భూమిలో డికెటి, పట్టా, అసైన్మెంట్, ప్రభుత్వ భూముల వివరాలను అడిగి తెలుసుకున్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ గిరీష

ఇప్పటివరకు ఎంతమందికి పరిహారం ఇచ్చారు. ఇంకా ఎంతమందికి చెల్లింపు చేయాలన్న విషయంలో సర్వేనెంబర్ వారీగా నివేదిక సమర్పించాలని సూచించారు. అవసరమైన భూసేకరణలో చుక్కల భూములుంటే వెంటనే సర్వే నెంబర్ వారీగా వాటిపై నివేదిక సమర్పించాలన్నారు. హెచ్ఎన్ఎస్ఎస్ యూనిట్ -1 భూ సేకరణలో భాగంగా మదనపల్లి, మొలకలచెరువు, పిటిఎం, తంబళ్లపల్లిలలో మిగులు భూ సేకరణ త్వరగా పూర్తి చేయాలన్నారు. అలాగే మంగంపేటకు సంబంధించి ప్రక్రియను పూర్తి చేసి త్వరగా అవార్డు పాస్ చేయాలని సంబంధిత తహశీల్దారును ఆదేశించారు. ఈ సందర్భంగా మంగపేట ఆర్అండ్ఆర్ లో భాగంగా చేపట్టిన పనులు ఏ దశలో ఉన్నాయని కలెక్టర్ అడుగగా సిసి రోడ్లు, అంగన్వాడీ కేంద్రం, నీటి వసతి, గృహ నిర్మాణాలకు మార్కింగ్, ఎలక్ట్రిఫికేషన్ తదితరాలలో పనులు టెండర్ ప్రక్రియలో ఉన్నట్లు ఆయా శాఖల అధికారులు పేర్కొన్నారు. ఆయా ప్రాజెక్టులకు సంబంధించి భూ సేకరణలో ఒక కాల పరిమితి నిర్ణయించుకొని, ప్రణాళిక బద్ధంగా నిర్దేశించిన సమయంలోగా భూసేకరణ పూర్తి చేసి జిల్లా అభివృద్ధికి పాటుపడాలని కలెక్టర్ పేర్కొన్నారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్, డిఆర్ఓ సత్యనారాయణ, రాయచోటి, మదనపల్లి, రాజంపేట ఆర్‌డిఓలు రంగస్వామి, మురళీ, భాస్కర్, ఎస్‌డిసిలు, ఇరిగేషన్, ఆర్‌డబ్ల్యుఎస్, ఆర్అండ్‌బి, హౌసింగ్, విద్యుత్, సర్వే శాఖల అధికారులు, సంబంధిత తహశీల్దార్లు పాల్గొన్నారు.

తక్కువ ధరకే నాణ్యమైన బియ్యం : జెసి

ప్రజాశక్తి- రాయచోటి

ప్రభుత్వ ఆదేశాల మేరకు తక్కువ ధరకే నాణ్యమైన బియ్యాన్ని ప్రజలకు అందించనున్నట్లు జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్ తెలిపారు. మంగళవారం స్థానిక రైతు బజారులో ఏర్పాటు చేసిన బియ్యం విక్రయ కేంద్రాన్ని జాయింట్ కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ ప్రస్తుతం బహిరంగ మార్కెట్‌లో బియ్యం ధరలు అధికంగా ఉన్నాయని, వీటిని అరికట్టేందుకు, సాధారణ ప్రజానీకానికి తక్కువ ధరకే బియ్యం అందజేసేలా ఈ కేంద్రాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. తక్కువ ధరకే బియ్యం అందజేయడానికి ముందుకు వచ్చిన రైస్ మిల్లర్లు, ట్రేడర్స్‌ను ఈ సందర్భంగా అభినందించారు. ఇందులో స్టీమ్ రకం బియ్యం రూ.46 కాగా, బిపిటి రకం బియ్యం రూ.48కు అందించనున్నట్లు చెప్పారు. బియ్యాన్ని బ్లాక్ చేసి, అధిక ధరలకు విక్రయిస్తే వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం కొనుగోలుదారులకు బియ్యం ప్యాకెట్లు అందజేశారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ వండాడి వెంకటేశ్వర్లు, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి , రైస్ మిల్లర్స్ ప్రతినిధులు, ట్రేడర్స్, రైతులు పాల్గొన్నారు.

రైతు బజార్‌లో బియ్యం విక్రయ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న జెసి ఫర్మాన్ అహ్మద్‌ఖాన్

యువత జాతీయ స్థాయిలో రాణించాలి

- జిల్లా పరిషత్ చైర్మన్ ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా పరిషత్ చైర్మన్ అమర్‌నాథ్‌రెడ్డి

ప్రజాశక్తి - రాయచోటి

యువ ఉత్సవ్ లాంటి కార్యక్రమాలు నేటి యువతరానికి స్ఫూర్తిదాయకంగా ఉండడంతో పాటు వారిలోని ప్రతిభ పాటవాలను వెలికి తీసేందుకు, దేశభక్తిని పెంపొందించేందుకు ఉపయోగపడతాయని, జాతీయ స్థాయిలో రాణించాలని జిల్లా పరిషత్ చైర్మన్ ఆకేపాటి అమర్‌నాథరెడ్డి అన్నారు. మంగళవారం శ్రీ సాయి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్ కాలేజీలో జిల్లా స్థాయి యువ ఉత్సవ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా పరిషత్ చైర్మన్ మాట్లాడుతూ భారత ప్రభుత్వం యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వశాఖ, కడప నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో జిల్లా స్థాయి యువ ఉత్సవ్ కార్యక్రమాన్ని నిర్వహించినందుకు అభినందించారు. యువ ఉత్సవ్‌లో వచ్చిన అవకాశాన్ని యువతి, యువకులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. 50 సంవత్సరాలుగా రాజకీయ రంగంలో ఉన్నానని రాజంపేట నియోజకవర్గ అభివృద్ధికి శాయశక్తుల కృషి చేస్తున్నానన్నారు. సభాధ్యక్షత వహించిన నెహ్రూ యువ కేంద్ర జిల్లా యువ అధికారి కె. మణికంఠ మాట్లాడుతూ యువ ఉత్సవ్‌లో భాగంగా పంచప్రాణ్ సందేశాన్ని వ్యాప్తి చేయడం ద్వారా ఆజాదీకా అమృత్ మహోత్సవ్ నిర్వహించుకోవడానికి అవకాశం ఉంటుందన్నారు. దేశ స్వాతంత్ర్యం 75వ వార్షికోత్సవం సందర్భంగా భారతదేశ స్వాతంత్ర్య పోరాటం, ఆదర్శాలు, విలువలను వ్యాప్తి చేయడానికి కార్యక్రమం మరింత దోహదపడతాయన్నారు. నిపుణుల మార్గదర్శకత్వంలో దేశంలోని యువ కళాకారులు, రచయితలు, ఫోటోగ్రాఫర్‌లు , వక్తలను ఏర్పాటు చేయడం జరుగుతుందని చెప్పారు. విఆర్ విద్య సంస్థల అధినేత వెంకట రమ ణరెడ్డి మాట్లాడుతూ భారతదేశం ఇటీవల వివిధ రంగాలలో సాధించిన ముఖ్య మైన పురోగతిని ప్రదర్శించడానికి యువ ఉత్సవాలు లాంటి కార్యక్రమాలు చక్కని వేదికన్నారు. యువత విద్యను ఏమాత్రం నిర్లక్ష్యం చేయరాదని చదువు ద్వారానే పేదరిక నిర్మూలన సాధ్యమవుతుందన్నారు. తమ కళాశాలలో చక్కటి కార్యక్రమాన్ని నిర్వహించిన నెహ్రూ యువ కేంద్రం వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కళాశాల ప్రిన్సిపల్ సుధాకరరెడ్డి మాట్లాడుతూ యువ ఉత్సవ్‌లో ప్రతిభావంతులైన యువత విస్తృత స్థాయిలో నిమగ్నమై ఉన్నారని నిర్ధారిం చడానికి, పెయింటింగ్, పద్యాలు, ప్రసంగం, ఫోటోగ్రఫీ, జానపద, సాంప్రదాయ కళలు నిర్వహించడం సంతోషకరమన్నారు. అనంతరం గెలుపొందిన విద్యార్థులకు నగదు బహుమతులను ప్రదానం చేశారు. ప్రశంసా పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో రాజంపేట జడ్‌పిటిసి దాసరి పెంచలయ్య, మండల కన్వీనర్ రామ్‌మోహన్ నాయుడు, సాధన విద్యా సంస్థల కరస్పాండెంట్ బివి.రెడ్డి, నెహ్రూ యువకేంద్ర అకౌంటెంట్ బాబురెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

నిరసన తెలుపుతున్న మాలమహానాడు నాయకులు

ఆక్రమణకు గురైన దళితుల భూములను కాపాడండి

ప్రజాశక్తి-పీలేరు

మండలంలో ఆధిపత్య పెత్తందారులచే దురాక్రమణకు గురైన దళితుల భూములను కాపాడాలని మాల మహనాడు నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం పీలేరు మండల మాలమహనాడు ప్రచార కార్యదర్శి దప్పేపల్లి అనంద్ ఆధ్వర్యంలో స్థానిక తహశీల్దార్ కార్యాలయం ముందు దురాక్రమణకు గురైన ఎస్సీల భూములను కాపాడాలని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాలమహనాడు నాయకులు తుమ్మల ధరణ్ కుమార్, నగరిమడుగు సుబాష్, జెట్టి మల్లికార్జున మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా, పీలేరు నియోజకవర్గం, పీలేరు మండలంలోని ఎర్రగుంటపల్లి, దొడ్డిపల్లి, రేగళ్ళ, రెవెన్యూ గ్రామాల్లో ఆధిపత్య పెత్తందారులు రెవెన్యూశాఖ అండదండలతో వందల ఎకరాల ఎస్సీల భూములను దురాక్రమణ చేస్తూ తమ పేర్లపై రెవెన్యూ రికార్డులను ఆన్లైన్ చేయించుకోవడం వెన్నతో పెట్టిన విద్యలా మారిందని ఆరోపించారు. తమ భూములు దురాక్రమణకు గురయ్యాయని బాధితులు ఎన్నిసార్లు వినతి పత్రాలు సమర్పించినా రెవెన్యూ అధికారులు తమ సమస్యలు పరిష్కరించకుండా బాధితులను కార్యాలయాల చుట్టూ తిప్పుకుంటూ కాలయాపన చేస్తున్నారని ఆరోపించారు. దురాక్రమణకు గురైన తమ భూములు సర్వే చేసి చూపాలని, అందుకోసం ముటేషన్లు కట్టినా విఆర్ఓ, సర్వేయర్లు వారిని కాళ్ళరిగేలా కార్యాలయం చుట్టూ తిప్పుకుంటూ, చివరకు ముటేషన్ల కొరకు వారు పెట్టిన రికార్డులు సరిగ్గా లేవని తహశీల్దారు తిరస్కరించారని విఆర్ఓలు, సర్వేయర్లు సమాధానాలు చెప్పడం పరిపాటిగా మారిందన్నారు. దురాక్రమణకు గురైన ఎస్సీల భూములను కాపాడి, బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు చేపట్టాలని లేనియెడల మాలమహనాడు ఆధ్వర్యంలో బాధితులతో కలసి భవిష్యత్ కార్యాచరణ చేపడతామని తెలియచేస్తూ స్థానిక తహశీల్దార్ ధనుంజయులుకు వినతిపత్రాన్ని సమర్పించారు. కార్యక్రమంలో మాలమహనాడు సీనియర్ నాయకులు కె.గట్టప్ప, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గుర్రం లోకనాథం, పల్లం యల్లప్ప, రవి పాల్గొన్నారు.

22న ప్రత్యేక లోక్ అదాలత్ : జడ్జి అన్నపూర్ణ

ప్రజాశకి-రాయచోటి

జాతీయ న్యాయ సేవాధికార సంస్థ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 22న ఉదయం 10:30 నుంచి సాయంత్రం 5:00 గంటల వరకు జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక లోక్ అదాలత్‌ను నిర్వహిస్తున్నట్లు, ప్రజలు, కక్షిదారులు సద్వినియోగం చేసుకొని సత్వర న్యాయం పొందాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి.అన్నపూర్ణ, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి, డిఎల్ఎస్ఎ సెక్రటరీ ఎస్.కవిత, సీనియర్ సివిల్ జడ్జి ప్రదీప్‌కుమార్ పేర్కొన్నారు. ఈ ప్రత్యేక లోక్ అదాలత్‌లో మోటార్ వాహనాల ప్రమాదాలు, భూ సేకరణకు సంబంధించిన కేసులను రాజీ చేసుకోవచ్చు అని తెలిపారు. మరింత సమాచారం కోసం 08562 258622, 244622 నంబర్లకు ఫోన్ ద్వారా సంప్రదించాలన్నారు.

రూ.13.21 కోట్ల రీఫండ్ స్కామ్‌లో

నిందితులు అరెస్టు : డిఎస్‌పి

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

మదనపల్లిలో మోసపూరితంగా రూ.13.21 కోట్ల ఆదాయపు పన్ను రీఫండ్‌ను కాజేసిన నిందితులను అరెస్టు చేసినట్లు డిఎస్‌పి కేశప్ప తెలిపారు. మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మదనపల్లి ఇన్‌కం టాక్స్ డిపార్ట్‌మెంట్‌లో టిడిఎస్ రీఫండ్స్ కాజేసి అప్పట్లో సస్పెన్షకు గురైన తంబళ్లపల్లె ఎస్‌టిఒ సబ్ ట్రెజరి ఆఫీసర్ శ్రీనివాసులు, బాలమురళి, పీలేరు ఎస్‌టిఒ ఇంతియాజ్, పుంగనూరు సీనియర్ అసిస్టెంట్ జీవానందంను అరెస్టు చేసినట్లు తెలిపారు. ఈ కేసులో మదనపల్లి బర్మా వీధికి చెందిన ఆడిటర్ వైఎస్.శ్రీనాథ్, అతని భార్య వైఎస్.రమ్య పరారీలో వున్నారని వారిని కూడా త్వరలోనే అరెస్టు చేస్తామని తెలిపారు. నలుగురు వ్యక్తులను అరెస్టు చేశామని చెప్పారు.

ఊమెన్ చాందీ మరణం తీరని లోటు

రాయచోటి టౌన్ : దేశ రాజకీయ నాయకుల్లో నైతిక విలువలున్న ఏకైక వ్యక్తి, ప్రజా నాయకుడు కేరళ మాజీ ముఖ్యమంత్రి ఊమెన్ చాందీ అని ఆయన మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అని అన్నమయ్య డిసిసి మైనార్టీ చైర్మన్ ఆడిటర్ మన్సూర్ అలీ ఖాన్ అన్నారు. మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ 1943లో జన్మించిన ఊమెన్ చాందీ కేరళ రాష్ట్రంలో 2004 నుంచి 2006 వరకు, తిరిగి 2011 నుంచి 2016 వరకు ముఖ్యమంత్రిగా పని చేశారన్నారు. 2018 సంవత్సరంలో ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శిగా ఎంపికై కాంగ్రెస్ పార్టీకి ఎనలేని సేవలు అందించారు. ప్రస్తుతం కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యులుగా ఉన్నారని చెప్పారు. నాలుగు దశాబ్దాలుగా రాజకీయాలలో ఉన్న ఉమెన్ చాందీ 12 సార్లు ఎమ్మెల్యేగా గెలిచి ఆ రాష్ట్ర ప్రజలకు ఎనలేని సేవలు అందించారన్నారు. ఆయన కుటుంబానికి తన ప్రాగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. **రాజంపేట అర్బన్ :** కేరళ మాజీ ముఖ్యమంత్రి ఊమెన్ చాందీ మరణం పార్టీకి తీరని లోటని కాంగ్రెస్ పార్టీ రాజంపేట నియోజకవర్గ ఇన్‌ఛార్జి పూల భాస్కర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 50 ఏళ్లుగా ప్రజల మన్ననలు పొంది రాజకీయ రంగంలో చరిత్ర సృష్టించిన రాజకీయ యోధుడని పేర్కొన్నారు.

నల్లజాతి సూరీడు నెల్సన్ మండేలా

వాల్మీకిపురం: నల్లజాతి సూరీడు నెల్సన్ మండేలా అని వాల్మీకిపురం జనవిజ్ఞాన వేదిక అధ్యక్షులు ప్రభుచరణ్ అన్నారు. మంగళవారం స్థానిక డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాలలో నెల్సన్ మండేలా జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా నెల్సన్ మండేలా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రభుచరణ్ మాట్లాడుతూ దక్షిణాఫ్రికాలో జన్మించిన నెల్సన్ మండేలా అక్కడి జాతివివక్షపై అలుపెరుగని పోరాటం చేశారన్నారు. 27 ఏళ్ల జైలు జీవితం అనుభవించిన మండేలా 1994-99మధ్య దక్షిణాఫ్రికా అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వర్తించారన్నారు. 1990లో భారత రత్న పురస్కారంతో భారతదేశం ఆయనను గౌరవించగా, 1993లో నోబెల్ పురస్కారం ఆయనను వరించిందన్నారు. ప్రపంచవ్యాప్తంగా అణచివేతకు వ్యతిరేకంగా పోరాడే కోట్ల మంది ప్రజలకు మండేలా ఒక ప్రతీకగా నిలిచారన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ కల్పన, ఉపాధ్యాయులు రామలక్ష్మమ్మ, ధనలక్ష్మి, గౌతమి, జ్యోతి, వినయ, బేబిప్రసన్న, ఉమ, శైలజ, సరస్వతి, విద్యార్థులు పాల్గొన్నారు.

నెల్సన్ మండేలా చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు

క్రీడాకారులతో సుగువాసి ప్రసాద్ బాబు

యువత విద్యలోనూ ముందుకు సాగాలి

ప్రజాశక్తి - రాయచోటి

యువత క్రీడా స్ఫూర్తితో పాటు విద్యలోనూ ముందుకు సాగాలని టిడిపి పాలక మండల మాజీ సభ్యులు సుగువాసి ప్రసాద్ బాబు పేర్కొన్నారు. పట్టణ పరిధిలోని గాలివీడు రింగ్ రోడ్డు క్రికెట్ గ్రౌండ్‌లో ఈనెల 1 నుంచి 18 వరకు నిర్వహించిన అన్నమయ్య ప్రీమియర్ క్రికెట్ టోర్నమెంట్‌లో విజేతలకు సుగవాసి ప్రసాద్‌బాబు మంగళవారం ముఖ్య అతిథిగా విచ్చేసి బహుమతులు ప్రదానం చేశారు. విజేతలైన విఆర్ హెలిపాడ్ జూనియర్ టీమ్స్ వారికి ఆర్గనైజర్స్ శాలువా కప్పి గజమాలతో సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ క్రికెట్ టోర్నమెంట్‌లో క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో ముందుకు వెళ్లాలని, అందరూ స్నేహభావంతో, ఐకమత్యంతో ఎటువంటి సమస్యలు లేకుండా టోర్నమెంట్‌ను ప్రశాంత వాతావరణంలో నిర్వహించిన ఆర్గనైజర్స్ ను అభినందించారు. క్రీడల వల్ల మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దారుఢ్యం ఏర్పడుతుందని, క్రీడాకారుల మధ్య స్నేహ భావం పెంపొందుతుందన్నారు. ఈ క్రీడా పోటీలలో విజేతలకు విన్నర్స్ టీమ్ విఆర్‌కు రూ.50 వేలు, రన్నర్స్ టీమ్ హెలిపాడ్ జూనియర్స్‌కు రూ.20 వేలు చొప్పున నగదు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఆర్గనైజర్స్ దిలీప్ రాయల్, గణేష్ రెడ్డి,వీనిత్ నాయుడు, శ్రీధర్ రెడ్డి, టిఎన్ఎస్ఎఫ్ శివ పాల్గొన్నారు.

విద్యుత్ మీటర్‌ను ఇంటిబయట అమర్చుకోవాలి

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

వినియోగదారులు విద్యుత్ మీటరును ఇంటి బయట అమర్చుకోవాలని ఎపి ఎస్‌పిడిసిఎల్ సౌత్ ఎఇ ఎ.బాలకృష్ణ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రతి నెలా విద్యుత్ సంస్థ నుంచి రీడింగ్ నమోదుకు వచ్చినప్పుడు ఇంటి యజమాని అందుబాటులో ఉన్నా, లేకున్నా రీడింగ్ నమోదుకు ఇబ్బంది ఉండదని పేర్కొన్నారు. తప్పుడు రీడింగ్ చూపేందుకు అవకాశం ఉండదన్నారు. రాబోవు మాసం నుంచి ఇంటి వెలుపల మీటర్లు ఉంటే విద్యుత్తు బిల్లు ఇచ్చేందుకు వీలుపడదని స్పష్టం చేశారు. ఇంటి బయట మీటర్లు ఏర్పాటు చేసేందుకు విద్యుత్తు శాఖ వారు ఎటువంటి రుసుం లేకుండా ఏర్పాటు చేసేందుకు సహకరిస్తారని పేర్కొన్నారు. పట్టణ, గ్రామీణ ప్రాంత విద్యుత్ వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని సంస్థకు సహకరించాలని కోరారు.

చిరు వ్యాపారులకు ఊతం : గిరీష

లబ్ధిదారులకు చెక్కును అందజేస్తున్న కలెక్టర్ గిరీష

ప్రజాశక్తి - రాయచోటి

రాష్ట్రంలోని చిరువ్యాపారులు, సంప్రదాయ వృత్తుల వారికి 'జగనన్న తోడు' పథకం బాసటగా నిలుస్తోందని కలెక్టర్ గిరీషా పీఎస్ తెలిపారు. జగనన్న తోడు 7వ విడతలో భాగంగా చిరు వ్యాపారులకు వడ్డీ రీయింబర్స్‌మెంట్‌ను ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి తాడేపల్లె క్యాంపు కార్యాలయం నుంచి కంప్యూటర్ బటన్ నొక్కి నేరుగా లబ్ధిదారుల ఖాతాలకు జమ చేసే కార్యక్రమాన్ని మంగళవారం ప్రారంభించారు. రాయచోటి కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలులో కలెక్టర్, జెసి ఫర్మన్ అహ్మద్, డిఆర్‌డిఎ పీడీ సత్యనారాయణ, గ్రామ, వార్డు సచివాలయ జిల్లా అధికారి మనోహర్‌రాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జగనన్న తోడు పథకం 7వ విడతలో జిల్లాలో మొత్తం 17,146 మంది లబ్ధిదారులకు రూ.1846.5 లక్షలు జమ చేశారని చెప్పార. ఈ పథకం ద్వారా రుణాలు పొంది సకాలంలో చెల్లించిన 14, 648 మందికి రూ.30.345 లక్షలు వడ్డీ రీయింబర్స్‌మెంట్ కింద లబ్ధిదారుల ఖాతాలో జమ చేశామన్నారు. ప్రభుత్వం చిరు వ్యాపారులకు ఎల్లవేళలా అండగా ఉంటుందన్నారు. తీసుకున్న రుణాలను సకాలంలో తిరిగి చెల్లించినట్లయితే తిరిగి వడ్డీ లేని రుణాలు పొందవచ్చునన్నారు. వీధి వ్యాపారులకు బాసటగా నిలుస్తున్న జగనన్నతోడు పథకాన్ని అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. చిరు వ్యాపారులకు రూ.10 వేలు వడ్డీ లేని రుణాలు ఇవ్వడంతో మహిళల ముఖంలో చిరునవ్వులు కనిపిస్తున్నాయని తెలిపారు. ఈ డబ్బును అనవసరాలకు ఉపయోగించకుండా తీసుకున్న అవసరాలకు మాత్రమే ఖర్చు చేసి ఆర్థికాభివృద్ధి చెందాలన్నారు. అనంతరం లబ్ధిదారులకు మెగాచెక్కును కలెక్టర్ అందజేశారు.

క్రాఫ్ట్ ఎగ్జిబిషన్‌ను పరిశీలిస్తున్న ప్రిన్సిపల్ యువరాజ్

'మిట్స్'లో క్రాఫ్ట్ ఎగ్జిబిషన్ ఏర్పాటు

ప్రజాశక్తి-కురబలకోట

స్థానిక మిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్ వారు ఆర్ట్, క్రాఫ్ట్ ఎగ్జిబిషన్‌ను ఏర్పాటు చేశారు. విద్యార్థుల్లో మేనేజ్‌మెంట్ స్కిల్స్‌ను పెంపొందించడానికి ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు ప్రిన్సిపల్ డాక్టర్ సి.యువరాజ్ అన్నారు. విద్యార్థులకు వ్యర్థ పదార్థాలతో బొమ్మలను తయారు చేసే విధానంపై పోటీలను నిర్వహించారు. వ్యర్థ పదార్థాలు మన పర్యావరణానికి హానికరమని, మరి కొన్ని వ్యర్థ పదార్థాలు ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు. ప్రతి ఎంబిఎ విద్యార్థి కూడా ఒక మంచి వ్యాపారవేత్తగా ఎదగడానికి మన ఆలోచనలే మన భవిష్యత్ అని ఆయన అన్నారు. విద్యార్థులు తయారుచేసిన వస్తువులను చూసి విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో ఎంబిఎ విభాగాధిపతి డాక్టర్ గీతాదేవి, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎన్నికలకు సమాయత్తం కావాలి

ప్రజాశక్తి-బి కొత్తకోట

రానున్న సార్వత్రిక ఎన్నికలకు ఇప్పటి నుంచే సమాయత్తం కావాలని నియోజకవర్గం టిడిపి పోలింగ్ కన్వీనర్ కదుమ శ్రీనివాసులు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. మంగళవారం పిటిఎం రోడ్డులోని కదుమ శ్రీనివాసులు ఫామ్‌హౌస్‌లో టిడిపి పార్టీ బూత్ ఇన్‌చార్జులు, కన్వీనర్లు, నాయకులతో ఇంటిగ్రేటెడ్ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు అలుపెరుగని కృషి చేయాలన్నారు. టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి శంకర్‌యాదవ్‌ను ఎమ్మెల్యేగా, ముఖ్యమంత్రిగా చంద్రబాబును గెలిపించుకునేందుకు కృషి చేద్దామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు నారాయణస్వామి రెడ్డి, పట్టణ అధ్యక్షుడు బంగారు వెంకటరమణ, కనికలు ప్రసాద్,సుకుమార్, దేరంగుల నారాయణ, గంజి మోహన్, మస్తాన్, మహేష్, శిల్పా, అంజి పాల్గొన్నారు.

గంగమ్మ జాతరకు రూ.లక్ష విరాళం

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

ఈనెల 20న నిర్వహించనున్న బలిజపల్లె గంగమ్మ జాతర కు రాజంపేట యువ నాయకుడు మేడా విజయశేఖర్‌రెడ్డి మంగళవారం జాతర కమిటీ సభ్యులకు లక్ష రూపాయలు విరాళం అందించారు. ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు మంగళవారం మేడా పెద్ద బాబును ఆయన స్వగృహంలో కలిసి శాలువాతో ఘనంగా సన్మానించి, జాతర ఆహ్వాన పత్రికను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతరలు, తిరునాళ్లు సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబిపజేస్తాయని అన్నారు. కార్యక్రమంలో బలిజపల్లె ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

మిగిలిన సీట్లకు దరఖాస్తులు ఆహ్వానం

ప్రజాశక్తి-లక్కిరెడ్డిపల్లి

లక్కిరెడ్డిపల్లిలోని కస్తూర్బాగాంధీ గురుకుల బాలికల పాఠశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో మిగిలిన సీట్లకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ నాగలక్ష్మి తెలిపారు. 2023-24 విద్యా సంవత్సరానికి సంబంధించిన బైపీసీలో మిగిలిన సీట్లకు దరఖాస్తులు కోరుతున్నట్లు ఆమె తెలిపారు 10వ తరగతి పాస్ అయి వారు ఈ నెల 26 తేదీ లోపు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. పూర్తి చేసిన దరఖాస్తులను కస్తూర్బా గురుకుల పాఠశాలలో సమర్పించాలని తెలిపారు.

ధ్రువీకరణ పత్రాలు సిద్ధం

ప్రజాశక్తి-తంబళ్లపల్లి

మండలంలోని తంబళ్లపల్లె పరిషత్తోపు పంచాయతీలో ప్రజలకు అవసరమైన ధ్రువీకరణ పత్రాలను జగనన్న సురక్ష కార్యక్రమంలో పంపిణీ చేసేందుకు సిద్ధం చేసుకోవాలని ఎంపిడిఒ సురేంద్రనాథ్ ఆదేశించారు. మంగళవారం ఎంపిడిఒ కార్యాలయంలో గ్రామవాలంటీర్లు, పంచాయతీ కార్యదర్శులు, సిసితో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ గ్రామ వాలంటీర్లు, గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు ఇంటింటికెళ్లి ప్రజలకు అవసరమైన ధ్రువీకరణ పత్రాలను గుర్తించి పంపిణీ చేసుకునేందుకు సిద్ధం చేసుకోవాలన్నారు. సమావేశంలో ఎపిఎం గంగాధర్ పాల్గొన్నారు.

విద్యార్థుల వివరాలు నమోదు చేయాలి

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

జూనియర్ ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థుల వివరాలను స్టూడెంట్ ఇన్ఫో వెబ్ సైట్‌లో వెంటనే నమోదు చేయాలని రీజినల్ ఇన్‌స్పెక్షన్ ఆఫీసర్ జి.వి.ప్రభాకర్‌రెడ్డి ఆదేశించారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో జూనియర్ కళాశాల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ అంశంపై ఇది వరకు చిత్తూరు, తిరుపతి పరిధిలో పూర్తి చేసామని, ఇందులో భాగంగానే మదనపల్లెకు వచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో జూనియర్ కళాశాల ప్రతినిధులు పాల్గొన్నారు.

ఆర్ఐఒకు సన్మానం

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

ఆర్ఐఒగా బాధ్యతలు చేపట్టిన అనంతరం మదనపల్లికి మొదటి సారిగా వచ్చిన ప్రభాకర్ రెడ్డికి కళాశాల ప్రిన్సిపల్ బాలకృష్ణమూర్తి ఆధ్వర్యంలో అధ్యాపకులు, అధ్యా పకేతరులు కలిసి దుశ్శాలువ, పూల మాల, పుష్పగుచ్ఛంతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కృష్ణారెడ్డి, సిద్ధార్థ కళాశాల ప్రిన్సిపల్ కృష్ణ రెడ్డి, వెంకటరెడ్డి సిద్ధార్థ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ వెంకటరెడ్డి, శ్రీసాయి చైతన్యశివతేజస్య కళాశాల ప్రిన్సిపల్ నిర్మల్ కుమార్ రెడ్డి, శ్రీమా నపల్లె జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ మహేశ్వర్‌రెడ్డి, రెడ్డెప్ప రెడ్డి.పి.రమణ, వెంకట్, శివ పార్వతి, శ్రీదేవి, శ్రీనివాసులు పాల్గొన్నారు.

గడువు ముగిసినా నిర్వహించని వేలం

- ప్రభుత్వ ఆదాయానికి గండి

ప్రజాశక్తి-బి.కొత్తకోట

పట్టణ పరిధిలోని చెన్నకేశవస్వామి ఆలయానికి సంబంధించిన గదులకు గడువు తీరిపోయింది. ఆ దుకాణాలకు దేవాదాయ శాఖ అధికారులు ఇంతవరకు వేలం పాట నిర్వహించకపోవడంతో ప్రభుత్వ ఆదాయానికి గండి పడుతోందని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో వేలంపాట ద్వారా ఈ దుకాణాలు దక్కించుకున్న గుత్తేదారులు, వీటిని వేరేకరికి దక్కకుండా చేసేందుకు ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. జనవరి 17న వేలం పాట నిర్వహిస్తామని పిలిచి వేలం పాటలు నిర్వహించకుండా వేర్వేరు మార్గాల ద్వారా అడ్డుకుంటున్నారని, గడువును పొడిగించుకునేందుకు సిద్ధమైనట్లు అనుమానాలు వ్యక్తం చేశారు. గత కొన్ని సంవత్సరాలుగా వారే ఉంటూ ఆ దుకాణాల ద్వారా వచ్చే ఆదాయాన్ని తామే పొందాలనే ఉద్దేశంతో వేలంపాట నిర్వహించకుండా అడ్డుపడుతున్నట్లు తెలిపారు. ఈ విషయంలో సంబంధిత అధికారులు స్పందించి వేలంపాట పై ఉన్న సందేహాలను నివృత్తి చేయాలని కోరారు. ఈ దుకాణాల విషయంలో ఉన్న తాడికారులు చొరవ తీసుకొని వేలంపాటలు నిర్వహించి దేవాదాయ శాఖ ఆదాయానికి గండి పడకుండా చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

వేలంపాట నిర్వహించని గదులు

ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం : ఎంపిపి

ప్రజాశక్తి-రామాపురం

ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం జగనన్న సురక్షపుల కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిందని మాజీ ఎమ్మెల్యే మోహన్ రెడ్డి అన్నారు. మండలంలోని సుద్దమళ్ళ గ్రామం, బయరెడ్డిగారిపల్లిలో సరస్వతిపల్లె గ్రామ సచివాలయ పరిధిలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని గ్రామ సర్పంచులు లక్ష్మీదేవి, మునీర్ బాషా అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమంలో లక్కిరెడ్డిపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ కర్ణపు విశ్వనాథ్‌రెడ్డి, మాజీ ఎంపిపి జనార్దన్‌రెడ్డి, డైరెక్టర్ హౌసేన్, రాజారెడ్డి, నాగభూషిరెడ్డి ఆంజినాయరెడ్డి, సూరం వెంకట సుబ్బారెడ్డి, చంద్రయ్య ఎంపిడిఒ, హైదర్‌వలి, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు. **కలకడ :** పేదరిక నిర్మూలనే ముఖ్యమంత్రి ఆశయంగా పెట్టుకు న్నారని ఎంపిపి శ్రీదేవి రవికుమార్ కొనియాడారు. మండలంలోని నడిమి చర్ల ఎర్రకో టపల్లి పంచాయతీలలో జగనన్న సురక్ష కార్య క్రమం నిర్వహిం చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి పాల్గొని అర్హులకు ధ్రువీకరణ పత్రాలను అందించారు. కార్యక్రమంలో జిల్లా ఉద్యాన శాఖ అధికారి రవి చంద్ర బాబు, తహశీల్దార్ ప్రదీప్, ఎంపిడిఒ పరమేశ్వర్‌రెడ్డి, లతీఫ్ ఖాన్, డిటి చంద్ర శేఖర్, జడ్‌పిటిసి సభ్య రాలు హారిక, సింగల్ విండో చైర్మన్ కమ లాకర్ రెడ్డి, ఎంపిటిసి కృష్ణారెడ్డి, మండల ప్రత్యేక ఆహ్వానితులు నాగమోహన్‌రెడ్డి, సర్పంచ్ నల్లమ్మ, సచివా లయ సిబ్బంది, సెక్రటరీ సుబ్ర హ్మణ్యం, వాలంటీర్లు పాల్గొన్నారు. **ఓబుల వారిపల్లి :** మండల పరిధి లోని కొర్లకుంట గ్రామంలో జరిగిన జగనన్న సురక్ష కార్య క్రమానికి ఎపిటిడిసి సాయికిషోర్‌రెడ్డి హాజరై అర్హులైన లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రాలను అందించారు. అర్హులైన లబ్ధిదారులను గుర్తించి 11 రకాల సేవలను ఉచితంగా ప్రభుత్వం అంది స్తుం దన్నారు. కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ నాగభూషణం, ఎంపిటిసి కుమార్‌రెడ్డి ,ఉపసర్పంచ్ రూపేష్‌రెడ్డి, జెసిఎస్ మండల కన్వీనర్ కౌలూరి అమరే శ్వర్‌రెడ్డి, ఎఒ మల్లిక, డిటి రామ్మోహన్, కృష్ణారెడ్డి, సర్పంచ్ నూకా జైపాల్‌రెడ్డి, మాజీ సర్పంచ్ ముక్కా రమేష్ రెడ్డి, సర్పంచ్ మధుసూదన్ రెడ్డి, ఎంపిటిసి గోగడ దుర్గాప్రసాద్, మాజీ ఎంపిటిసి ప్రసాద్ పాల్గొన్నారు. **లక్కిరెడ్డిపల్లి :** మండలంలోని మద్దిరేవుల ఈడిగపల్లె సచివాలయ ఆవరణంలో ఏర్పాటు చేసిన జగనన్న సురక్ష కార్యక్రమం ఎంపిపిల సంఘం అధ్యక్షులు మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి, మాజీ ఎంపిపి అంబా బత్తిన రెడ్డయ్యలతో కలిసి మాజీ ఎమ్మెల్యే మోహన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో తహశీల్దార్ ఉదయ్ శంకర్‌రాజు, ఎంపిడిఒ వెంకటరమణారెడ్డి, ఇఒపిఆర్‌డి పట్నాయక్, పంచాయతీ సెక్రటరీ ఇమామ్ బాషా, సుధీర్, కో-ఆప్షన్ సభ్యులు సయ్యద్‌అమీర్, వ్యవసా యశాఖ జిల్లా సలహా మండలి సభ్యులు రవిరాజు, ఉప మండల అధ్యక్షులు సమరసింహారెడ్డి పాల్గొన్నారు. **కలికిరి :** మండలం మునోళ్ళపల్లి, కలికిరి వన్ ప్రాంతాలలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సహకార బ్యాంకు డైరెక్టర్ నల్లారి తిమ్మారెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమంలో తిమ్మారెడ్డి, జెడ్పిటిసి పద్మజాల లోకవర్ధన్, ఎంపిడిఒ గంగయ్య, ఎంపిపి నూర్జహాన్, సర్పంచ్ ప్రతాప్‌కుమార్‌రెడ్డి, వైసిపి నాయ కులు ఇనాముల్లా సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

కలకడ : సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిపి శ్రీదేవి రవికుమార్

మామిడి మొక్కలను నాటుకోవాలి : పీడీ

మామిడి మొక్కలను పరిశీలిస్తున్న పీడీ మద్దిలేటి

ప్రజాశక్తి-రామాపురం

మండలంలోని నల్లగుట్టపల్లి పంచాయతీ పరిధిలోనే ఉపాధిహామీ ద్వారా నాటిన మామిడి మొక్కలను మంగళవారం జిల్లా ఉపాధి హామీ పీడీ మద్దిలేటి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల వ్యాప్తంగా 102 మంది రైతులకు సంబంధించి 262 ఎకరాలలో మామిడి మొక్కలను నాటుతున్నారని అన్నారు. ఇప్పటివరకు 30 ఎకరాల్లో రైతులు మామిడి మొక్కలు నాటారని మిగిలిన రైతులు కూడా త్వరలో తమ పొలాలలో మామిడి మొక్కలు నాటుకోవాలని అన్నారు. మామిడి మొక్కల గుంతలకు ఉపాధి కూలీల ద్వారా గుంతలు ఏర్పాటు చేస్తారని అన్నారు. ఈ చెట్లు మూడు సంవత్సరాలు పాటు మొదటిగా రైతులకు నాటుకోవాదానికి. దున్నటానికి అంతర పంటలకు ప్రభుత్వమే డబ్బులు ఇస్తోందని అన్నారు. రైతు ఎకరాకు వెయ్యి రూపాయలు చొప్పున ఇవ్వడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఇసి శ్రీకాంత్ రెడ్డి, టిఎ బాబు, ఫీల్డ్ అసిస్టెంట్ లు రానా ప్రతాప్, రఘునాధ, రైతులు పాల్గొన్నారు.

చంద్ర నివాసంలో జగన్‌మోహన్‌రాజు

చంద్రపై దాడి దుర్మార్గం :'చమర్తి'

(ఒంటిమిట్ట) సిద్దవటం : టిడిపి ఎన్‌ఆర్‌ఐ చంద్ర పై వైసిపి దాడి దుర్మార్గమైన చర్య అని టిడిపి నేత చమర్తి జగన్మోహన్‌రాజు అన్నారు. సిద్దవటం మండలం, మాధవరం గ్రామానికి చెందిన టిడిపి ఎన్ఆర్ఐ చలపాటి చంద్రపై వైసిపి దాడి జరిగిన విషయం తెలుసుకొని దాడిలో గాయపడిన చంద్రను మంగళవారం వారి స్వగృహంలో పరామర్శించారు. ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ వైసిపి నేతల దాడిని ఖండిస్తూ, దాడికి తగిన మూల్యం చెల్లించిక తప్పదన్నారు. దాడి చేసిన వైసిపి నాయకులపై కేసు నమోదు చేయకుండా తిరిగి తమ నాయకునిపై ఎస్‌సి, ఎస్‌టి కేసు నమోదు చేసిన పోలీసులు అధికార పార్టీ నాయకులకు తొత్తులుగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో మాజీ కల్లుగీత కార్మిక రాష్ట్ర డైరెక్టర్ కొమరా వెంకట నరసయ్య, సిద్ధవటం మాజీ జడ్‌పిటిసి చలమయ్య యాదవ్, ఒంటిమిట్ట మాజీ ఎంపిపి లక్ష్మీనారాయణ నాయుడు, గంజి సుబ్బరాయుడు, శివారెడ్డి, శరత్‌రెడ్డి, పిచ్చిరెడ్డి, మల్లికార్జున, మధు పాల్గొన్నారు.

దేవస్థాన నిర్వహకులు తెలిపారు. దళిత సంఘాల నాయకులు అభ్యంతరం చెప్పడంతో గ్రామంలో ఉద్రిక్తత పరిస్థితులు ఏర్పాడ్డాయి. సిఐ సాధిక్ అలీ, ఎస్ఐ రవీంద్రబాబు, తహశీల్దార్ విద్యాసాగర్ ఇరు వర్గాలతో చర్చించారు. మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనాథ్‌రెడ్డి శ్మశాన వాటిక కొరకు అరఎకరం భూమి ఇస్తానని చెప్పడంతో దళిత నాయకులు అభ్యంతరం చెప్పారు. అనుమతించకపోతే మదనపల్లె సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట భౌతికాయంతో ధర్నా నిర్వహిస్తామని చెప్పారు. సున్నితమైన విషయం కావడంతో అధికారులు ఖననం చేసేందుకు అనుమతినిచ్చారు. త్వరలోనే గ్రామ సమీపంలో దళితుల శ్మశాన వాటికకు ఎకరం స్థలాన్ని ఏర్పాటు చేస్తామని తహశీల్దార్ తెలిపారు.

ఉపాధ్యాయులకు వీడ్కోలు

ప్రజాశక్తి-పీలేరు

మండలంలోని ఎనమలవారిపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేస్తూ బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు సహ ఉపాధ్యాయులు, విద్యార్థులు వీడ్కోలు పలికారు. మంగళవారం మండలంలోని ఎనమలవారిపల్లి పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు బి.వేణుగోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో బదిలీ అయిన ఉపాధ్యాయులు కె.ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, కె. శ్రీనివాసులును పాఠశాల ఉపాధ్యాయ బృందం సన్మాన, సత్కారాలతో ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ పాఠశాల, విద్యార్థుల విద్యాభివృద్ధికి వారు చేసిన కృషిని ప్రశంసించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు జె.సూర్యప్రకాష్, ఎం.రెడ్డప్ప రెడ్డి, ఎల్.అన్సారీ, పి.మస్తాన్ సాహెబ్, జె.అమర్నాథ్‌రెడ్డి, వి.వెంకటరమణ, వి.శ్రీధర్‌బాబు, పి.రమేష్‌బాబు, మునిరాజ నాయుడు పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ నూతన కమిటీ సభ్యులు

ఆప్త మిత్రుడికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి-పీలేరు

కష్టాల్లోని తమ ఆప్త మిత్రులకు ఇతోధిక సాయం అందించి, ఆదుకోవడం తమ కనీస ధర్మమని పట్టణం, కోటపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1995-96 10వ తరగతి పూర్వ విద్యార్థులు తెలిపారు. భవన నిర్మాణ కార్మికుడిగా పని చేసుకుంటూ జీవనం సాగించే తమ మిత్రుడు ఆనంద్ ఇటీవల ప్రమాదవశాత్తు ద్విచక్ర వాహన ప్రమా దంలో గాయపడి నిస్సహాయస్థితిలో ఉన్న విషయం తెలుసుకుని పూర్వ విద్యార్థులైన ఆనంద్ మిత్రులు ఆర్థిక సాయాన్ని అందించి ఆలంబనగా నిలిచారు. 1995-96 బ్యాచ్ పదవ తరగతి పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ తమ బ్యాచ్‌లో ఎవరు ఇబ్బందుల్లో ఉన్నా కుల మతాలకతీతంగా వారికి చేయూతనిచ్చి ఆదుకుంటున్నామని అన్నారు. తాము తమ గురువుల నుంచి విద్యాబుద్ధులతో పాటు మానవతా విలువలు, సేవాగుణం వంటివి అలవర్చుకున్నామని అన్నారు. కార్యక్రమంలో బాలాజీ నాయక్, గండికోట వెంకటేష్, పసల రెడ్డిశేఖర్, నరేంద్ర, భాస్కర, రెడ్డి ఆనంద్ పాల్గొన్నారు.

విద్యా రంగ సమస్యల పరిష్కారమే లక్ష్యం

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

విద్యా రంగ సమస్యల పరిష్కారమే ఎస్ఎఫ్ఐ లక్ష్యమని జిల్లా ఉపాధ్యక్షులు రమణ తెలియజేశారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎస్ఎఫ్ఐ నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్ష, కార్యదర్శులుగా నాసర్, నరసింహులు, ఉపాధ్యక్షులుగా కార్తీక్, పవన్ కుమార్, నందగోపాల్, సహాయ కార్యదర్శులు సుధీర్, చైతన్య, డేనియల్‌లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర జిల్లా కమిటీ పిలుపుతో పాటు ప్రభుత్వ విద్యారంగ సమస్యలు పరిష్కారం అయ్యేవరకు, నూతన విద్యా విధానానికి వ్యతిరేకంగా స్థానిక విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం రాజీలేని పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు హరికృష్ణ, వంశీ, హరి, పెంచలయ్య పాల్గొన్నారు.

విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేత

ప్రజాశక్తి-రాజంపేట

బోయనపల్లిలోని అన్నమాచార్య ఇంజినీరింగ్ కళాశాలలో గత 15 రోజుల పాటు నిర్వహించినసి' ప్రోగ్రామింగ్ పాల్గొన్న విద్యార్థులకు సర్టిఫికెట్లు అందించారు. ఎఐటిఎస్ కళాశాల అధ్యాపకులు ఎస్.మహ్మద్ రఫీ, బి.నవీన్‌కుమార్‌లు ఇంటర్మీడియట్ విద్యార్థులకు ఉచిత శిక్షణా కార్యక్రమం అందించారు. కార్యక్రమంలో 180 మంది విద్యార్థులు పాల్గొన్న ట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్ఎంవి.నారాయణ వెల్లడించారు. శిక్షణ పూర్తిచేసుకున్న విద్యార్థులకు కళాశాల వ్యవస్థాపకులు సి.గంగిరెడ్డి చేతుల మీదుగా పత్రాలను అందించారు. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ ఇంటర్మీడియట్ పూర్తి చేసుకున్న విద్యార్థులు 'సి' ప్రోగ్రామింగ్ లాంగ్వేజిని నేర్చుకోవడం ద్వారా ఇంజినీరింగ్ విద్యలో సులువుగా ఉంటుందని, ప్రస్తుత కాలంలో అనేక ఉపయోగాలు ఉన్నాయని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఎస్ఎంవి. నారాయణ, సిఎస్ఇ విభాగా ధిపతి ఎం.సుబ్బారావు, పి.ఫణీంద్రకుమార్‌రెడ్డి, హరికృష్ణ పాల్గొన్నారు.

విద్యా సామగ్రి పంపిణీ

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

లయన్స్ క్లబ్ కార్యదర్శి సంగరాజు నరసింహరాజు సహకారంతో మంగళవారం బోయినపల్లి అరుంధతివాడలోని ప్రాథమిక పాఠశాలలో విద్యా ర్థులకు విద్యా సామగ్రి పంపిణీ చేశారు. పుస్తకాలు, అట్టలు, పెన్నులు, పెన్సిళ్లు, స్కేళ్లు వంటివి అందజేశారు. ఈ ఎంఇఒ-2 సుబ్బరాయుడు, లయన్స్ క్లబ్ జిల్లాచైర్మన్ పోతుగుంట రమేష్ నాయుడు మాట్లాడుతూ విద్యార్థులు జ్ఞానంతో పాటు క్రమశిక్షణతో కూడిన జీవితాన్ని అలవర్చుకోవాలని సూచించారు. లయన్స్ క్లబ్ గత కొన్ని సంవత్సరాలుగా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించామన్నారు. సామాజిక సేవా కార్యక్రమాలలో లయన్స్ క్లబ్ ఎల్లప్పుడూ ఉంటుందని తెలియజేశారు. భవిష్యత్తులో మరిన్నీ సేవా కార్యక్రమాలు చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటసుబ్బయ్య, లయన్స్ క్లబ్ అధ్యక్షులు పెనిగిలపాటి చంద్ర నాయుడు, రీజియన్ మాజీ చైర్మన్ షేక్ అబ్దుల్లా, మాజీ అధ్యక్షులు వెంకటసుబ్బయ్య నాయుడు, జోన్ చైర్మన్ గుల్జార్ భాష, ఉపాధ్యాయులు, పిల్లలు పాల్గొన్నారు.

విద్యార్థులకు విద్యా సామగ్రి అందిస్తున్న లయన్స్ క్లబ్ ప్రతినిధులు

రేపు ఎమ్మెల్యే రాక

తంబళ్లపల్లె : ఎంపిడిఒ కార్యాలయంలో గురువారం జరిగే తంబళ్లపల్లె పరిషత్తోపు గ్రామపంచాయతీలో జగనన్న సురక్ష కార్యక్రమానికి ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరవుతారని సర్పంచులు నీలుఫర్, పర్వతమ్మలు తెలిపారు. ఎంపిడిఒ కార్యాలయం ఆవరణలో జగనన్న సురక్ష కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. ప్రజలకు అవసరమైన పలు రకాల ధ్రువీకరణ పత్రాలను ఎమ్మెల్యే చేతుల మీదగా పంపిణీ చేస్తారన్నారు. ప్రజాప్రతినిధులు, నాయకులు ,కార్యకర్తలు, ప్రజలు తప్పక హాజరుకావాలని కోరారు.

చెన్నరాయునిపల్లిలో ఉద్రిక్తత

ప్రజాశక్తి-ములకలచెరువు

పెద్దతిప్పసముద్రం మండలంలోని టి.సదుంపంచాయతీ, చెన్నరాయునిపల్లిలో మంగళవారం స్వల్ప ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. సోమవారం రాత్రి చెన్నరాయునిపల్లికు చెందిన దళిత మహిళ రామక్క అనారోగ్యంతో మృతి చెందింది. పాపాఘ్ననది ఒడ్డున ఖననం చేయడానికి ఏర్పాట్లు చేశారు. సంఘమేశ్వ రస్వామి ఉత్సవాలు నిర్వహించే సమయంలో ఇబ్బందులు ఎదురవుతాయని వేరొక స్థలంలో ఖననం చేసుకోవాలని

సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ సృజన

'మిషన్ ఇంద్రధనస్సు'ను విజయవంతం చేయండి

ప్రజాశక్తి-నందలూరు

కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మిషన్ ఇంద్రధనస్సు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని డాక్టర్ సృజన కోరారు. మంగళవారం ఎంఎల్ హెచ్‌పిలకు ఎఎన్ఎం, ఆశ కార్యకర్తలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ ఇంటెన్సిఫైడ్ మిషన్ ఇంద్రధనస్సు 5.0 మూడు విడతలుగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మొదటి విడత ఆగస్టు 7 నుంచి 12వరకు, రెండో విడత 11 సెప్టెంబర్ నుంచి 16 వరకు, మూడవ విడత అక్టోబర్ 9 నుంచి 14 వరకు జరుగునట్లు తెలిపారు. మైక్రో యాక్షన్ ప్లాన్ తయారు చేయడం మీద ఎంఎల్ హెచ్‌పిలకు, ఎఎన్ఎం, ఆశ కార్యకర్తలకు అవగాహన కల్పించినట్లు తెలిపారు. కార్యక్రమంలో పిహెచ్‌ఎన్ శైలజ, సూపర్వైజర్ సునీల్, హిమశంకరి, ఎంఎల్ హెచ్‌పి లు, హెల్త్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

నేడు విద్యుత్‌కు అంతరాయం

ప్రజాశక్తి-నందలూరు

మండలంలో విద్యుత్ మరమ్మతుల కారణంగా బుధవారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు డిఇఇ మురళీధర్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒంటిమిట్ట 130 కెవి ట్రాన్స్‌ఫార్మర్‌కు మరమ్మతులు నిర్వహిస్తుండడంతో చింతకాయలపల్లి, పాటూరు, నందలూరు, నల్లతిమ్మ య్యగారిపల్లి, చెన్నయ్యగారిపల్లి, సబ్‌స్టేషన్ల పరిధిలో మర మ్మతులు నిర్వహిం చడంతో పాటు విద్యుత్ తీగలకు ఉన్న చెట్లను తొలగించడం జరుగుతుంది. కాబట్టి విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు తెలిపారు. వినియోగ దారులు విద్యుత్ సంస్థకు సహకరించాలని కోరారు.

జిఇఆర్‌పై సమీక్ష

ప్రజాశక్తి-పెద్దమండ్యం

మండలంలోని సి.గొల్లపల్లి పంచాయతీ గ్రామ సచివాలయంలో మంగళవారం మండల స్పెషల్ ఆఫీసర్ రవిచంద్ర వెల్ఫేర్ అసిస్టెంట్లు, వాలంటీర్లకు జిఇఆర్ పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ తమ పరిధిలోని పాఠశాలలో విద్యార్థులు సంఖ్య పెంచాలని, అందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒలు మనోహర్, రామకృష్ణ, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

'టీం జగనన్న'కు ముగ్గురు ఎంపిక

ప్రజాశక్తి-కలికిరి

టీం జగనన్నలో ప్రతిభ కనబరచిన ఐదుగురిని ఎంపిక చేయడం జరిగింది. వీరిలో కలికిరి పంచాయతీ బీడీ కాలనీకి చెందిన భాను ప్రకాష్, రెడ్డివారిపల్లికి చెందిన బావజాన్, అద్దవారిపల్లి పంచాయితీకి చెందిన మల తోటి నరేష్‌లను ఎంపికైనట్లు వైసిపి నాయకులు వేంపల్లి ఖాదర్‌వలీ తెలిపారు. ఎంపికైన వారికి ఎమ్మెల్యే చింతలరామచంద్రరెడ్డి చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను అందజేసి అభినందించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చేపట్టిన కార్యక్రమాలను ప్రజలకు చేరువ చేసే టీమ్ జగనన్న యాప్ ద్వారా సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉన్నవారిని సన్మానించడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. కార్యక్రమంలో వార్డు మెంబర్ ఖాదర్‌బాషా, షామీర్ పాల్గొన్నారు.

ఎంపికైన వారికి ప్రశంసా పత్రాలను అందిస్తున్న ఎమ్మెల్యే

బాధితులకు నష్టపరిహారం అందించాలి

ప్రజాశక్తి-రాజంపేట

నందలూరు మండలం తిమ్మరాచుపల్లె గ్రామానికి చెందిన సోమశిల ముంపు బాధితురాలు గీతాల పిచ్చమ్మకు వెంటనే నష్టపరిహారం అందించాలని మంగళవారం హైకోర్టు న్యాయవాది వివి రమణ రావు కోరారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ సోమశిల ముంపు బాధితురాలు గీతాల పిచ్చమ్మ గ్రామ పొలంలోని సర్వే నెంబర్ 70/1లో 52.21 ఎకరాల భూమిని ప్రభుత్వం ముంపు ప్రాంతంగా గుర్తించిందని తెలిపారు. అందించిన విస్తీర్ణానికి నష్టపరిహారం అందలేదని దీనిపై కోర్టును ఆశ్రయించారు. అందుకు స్పందిస్తూ సబ్ కలెక్టర్ ఆ భూమికి సంబంధించిన ధ్రువపత్రాలను జత చేసి అందించాలని కోరారు. హైకోర్టు న్యాయవాది డిప్యూటీ స్పెషల్ కలెక్టర్ కె.భాస్కర్ అందుబాటులో లేకపోవడంతో సంబం ధిత సూపరింటెండెంట్ రమణకు నోటీసులు అందజేశారు.

జాతరకు జడ్‌పి చైర్మన్‌కు ఆహ్వానం

రాజంపేట రూరల్ : పట్టణం బలిజపల్లి గ్రామంలో వెలసిన గంగమ్మ జాతర ఈనెల 20న జరగనున్న సందర్భంగా జిల్లా పరిషత్ చైర్మన్ ఆకేపాటి అమర నాథరెడ్డిని గంగమ్మ జాతర కమిటీ సభ్యులు జాతరకు రావాలని ఆహ్వానించారు.

జడ్‌పి చైర్మన్‌ను సన్మానిస్తున్న జాతర నిర్వాహకులు

క్రైం కార్నర్

గంజాయి స్వాధీనం : నలుగురు అరెస్టు

ప్రజాశక్తి-రైల్వేకోడూరు

పట్టణంలో 1020 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకుని నలుగురిని అరెస్టు చేసినట్లు ఎస్ఐ జె.మోహన్ కుమార్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్‌పి, డిఎస్‌పి, సిఐల ఆదేశాల మేరకు స్థానిక ఎస్ఐ వెంకటేశ్వర్లు, రెవెన్యూ అధికారులు, పోలీసు సిబ్బందితో కలిసి గ్రామపంచాయతీ కాలనీ క్రాస్ రోడ్డు వద్ద పలిగిలక్ష్మి అనే మహిళ వద్ద నుంచి గుణదీప్, శ్యాంసుందర్,కిషోర్ అనే ముగ్గురు గంజాయిని కొనుగోలు చేస్తూ ఉండగా నలుగురిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. వారి వద్ద నుంచి 1020 గ్రాముల గంజాయి, ఒక ఆటో, రెండు ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకొని,కోర్టులో హాజరు పరచి నట్లు తెలిపారు.

స్వాధీనం చేసుకున్న గంజాయితో ఎస్ఐ

కేసులో ఒకరిని తప్పించారని ఆందోళన

పోలీసులు ఒకరిని తప్పించి నలుగురిని అరెస్టు చేశారని నిందితుల బంధువులు పోలీస్ స్టేషన్ ఎదుట ఆందోళన చేపట్టారు. గంజాయి కేసులో అరెస్టు అయిన శ్యామ్‌సుందర్ తల్లిదండ్రులు బుచ్చమ్మ, రామకృష్ణ, మరొక నిందితుడు కిషోర్ సోదరి కవిత పోలీస్‌స్టేషన్ ఆందోళన చేపట్టారు. గంజాయి కేసుకు సంబంధించి ఐదుగురిని అదుపులోకి తీసుకున్నారని దేవా అనే వ్యక్తిని అధికార పార్టీ నాయకులు కేసు నుంచి తప్పించారని అన్నారు. అతని కారణంగానే వీరం దరూ ఆ కేసులో దొరికిపోయారని చెప్పారు. దేవాను ఎందుకు తప్పించారో పోలీసులు సమాధానం చెప్పాలని పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐని మహిళలను నిలదీశారు.

గుర్తు తెలియని వాహనం ఢీకొని యాచకుడు మృతి

ప్రజాశక్తి-రామాపురం

మండల పరిధిలోని నీలకంఠరావుపేటసమీపంలోని శివాలయం వద్ద మంగళవారం గుర్తు తెలియని వాహనం ఢీకొని యాచకుడు మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. శవపరీక్ష నిమిత్తం మృతదేహాన్ని లక్కిరెడ్డిపల్లి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.